నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
19 ఫిబ్రవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# వికసిత్ భారత్ మోడీ తోనే సాధ్యం

## కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** వికసిత భారత్ కేవలం మోడీతోనే సాధ్యమని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం గుంటూరు హిందూ ఫార్మసీ కాలేజీల్లో కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 ప్రజా బడ్జెట్ గురించి మేధావులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ దేశమైన అభివృద్ధి చెందాలంటే వ్యవసాయం, చిన్న పరిశ్రమల అభివృద్ధి చెందాలన్నారు. ఇందుకోసం అనుకున్నగానే బడ్జెట్ పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి రూ. 2,50,000 కంటే మించిన ఆదాయంపై పన్ను వసూలు చేసిందని, కానీ మోడీ ప్రభుత్వం కుటుంబంలో రూ. 12 లక్షల ఆదాయం ఉన్నవారికి ఆదాయ పన్ను తరలింపు చేయడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. వ్యవసాయం చేసే వారికి అండగా రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. ఎమ్మెస్ ఎమ్ యి లకు రూ. రెండు లక్షల కోట్లు కేటాయించిందని తెలిపారు. ఉన్నత చదువులు చదువుకున్న యువతకు ఉద్యోగాలు కాకుండా ఎంఎస్ఎంఈ స్టార్టప్‌ల మిగతా 3వ పేజీలో



## వివాదాలకు తావులేకుండా టీచర్ల సీనియారిటీ జాబితాను రూపొందించండి

- జీవో 117కు ప్రత్యామ్నాయ వ్యవస్థపై తర్వలోనే ప్రజాప్రతినిధులతో వర్క్ షాప్
- జూనియర్ కాలేజీ గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాల పెంపుపై త్వరలోనే సానుకూల నిర్ణయం
- జీవో నెం.42 ద్వారా ఎయిడెడ్ కాలేజీల ఆస్తులు కాజేసేందుకు జగన్ రెడ్డి కుట్ర
- పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై సమీక్షలో నారా లోకేష్

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల బదిలీల విషయంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా టీచర్ల సీనియారిటీ జాబితాలను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. మంగళవారం ఉండవల్లి నివాసంలో పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి సమీక్ష నిర్వహించారు. జీవో 117కు ప్రత్యామ్నాయ వ్యవస్థపై తర్వలోనే ప్రజాప్రతినిధులకు వర్క్ షాప్ నిర్వహించి వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. త్వరలో చేపట్టనున్న డీఎస్సీ నిర్వహణ సన్నద్ధతపైనా సమావేశంలో కూలంకుషంగా చర్చించారు.

**జూనియర్ కాలేజీ గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాల పెంపుపై త్వరలోనే సానుకూల నిర్ణయం**

జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాలు పెంచాలనే డిమాండ్ పై సమావేశంలో చర్చ జరిగింది. దీనిపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో నూతన సిలబస్ ను ప్రవేశపెట్టనున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జూనియర్ లెక్చరర్ల బదిలీలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ఈ నెల 20వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కలిసి మంత్రి మిగతా 3వ పేజీలో

# టెంపుల్ టూరిజం అభివృద్ధికి అధిక అవకాశాలు



## కొండవీడు కోట అభివృద్ధిపై ముఖ్యమంత్రితో చర్చిస్తాం : ప్రత్తిపాటి పుల్లారావు



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** టెంపుల్ టూరిజం అభివృద్ధికి అత్యధిక అవకాశాలున్న పర్యాటక ప్రదేశం కొండవీడు కోట అని, ముఖ్యమంత్రి చంద్రబాబుకి కూడా ఈ పర్యాటక ప్రదేశమంటే ఎంతో ఇష్టమని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఇంధన, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి కొండవీడు కోట ప్రాంతాన్ని పరిశీలించి, చేయాల్సిన అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా అక్కడ సినిమా చిత్రీకరణ చేస్తున్న నటుడు శివాజీని, చిత్ర బృందాన్ని మంత్రి గొట్టిపాటి, మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... కొండవీడు పర్యాటక ప్రదేశానికి వెళ్లే ఘాట్ రోడ్ నిర్మాణం గతంలో టీడీపీ ప్రభుత్వంలోనే నిర్మించడం జరిగిందన్నారు. కొండవీడు అభివృద్ధితో ఈప్రాంత రూపురేఖలే మారిపోతాయన్నారు. ఈ ప్రదేశాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయాలన్న సదుద్దేశంతోనే చంద్రబాబు అప్పట్లోనే తిరుపతి ఘాట్ రోడ్డుకి ధీటుగా మంచి ఘాట్ రోడ్డు నిర్మించారని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు కోటపై ఉన్న చెరువుల్ని కూడా గతంలో సుందరీకరించామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కోటప్రాంతం నిర్జీవంగా తయారైందన్నారు. మన ప్రాంతానికి చెందిన నటుడు శివాజీ ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకొచ్చేలా ఇక్కడ సినిమా చిత్రీకరణ చేయడాన్ని అభినందిస్తున్నానన్నారు. పర్యాటక శాఖ కార్యదర్శి కృష్ణతేజకు ఈ ప్రాంత గొప్పతనం తెలియచేసి, చేయాల్సిన అభివృద్ధి గురించి తెలియచేస్తామని పుల్లారావు తెలిపారు. రెడ్డిరాజులు పరిపాలించిన మిగతా 3వ పేజీలో

## విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర పరిధిలోని విలీన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం కమీషనర్ తమ రోజు వారీ పర్యటనలో భాగంగా బుడంపాడు, బొంతపాడులోని పలు ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ విలీన గ్రామాల్లో రోడ్లు, త్రాగునీటి వసతి, మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వార్డ్ సచివాలయ కార్యదర్శులు తమ సచివాలయం పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలపై సమగ్ర అవగాహన కల్గి ఉండి అందుకు అనుగుణంగా ఉన్నతాధికారులకు నివేదిక అందించాలని ఆదేశించారు. అలాగే ప్రజారోగ్య కార్మికుల రేషనలైజేషన్ పూర్తి అవుతున్నందున పారిశుధ్య పనుల్లో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా పర్యవేక్షణ చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లకు స్పష్టం చేశారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ సతీష్ కుమార్, ఎఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** యువతకు ఉద్యోగ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పల్నాడు జిల్లా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. అమరావతి మండలం ధరణికోటలోని కేరళ మోడల్ స్కూల్ టీచర్లను కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. రాష్ట్రంలో 4 లక్షల ఉద్యోగ రూపకల్పన పెట్టుబడుల ద్వారా రానున్నట్లు తెలిపారు.

## చేబ్రోలు అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** అంగన్ వాడీ కార్యకర్త లకు 120 రోజులు శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళ వారం నుండి ఆరు రోజుల శిక్ష తరగ తులను మండల కేంద్రమైన చేబ్రోలు ప్రారంభించారు. స్థానిక సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ తరగతులు తొలిరోజు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులు చేబ్రోలు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో జరిగాయి. శిక్షణా తరగతులు జ్ఞానజ్యోతి ట్రైనింగ్ నిర్వహించారు. మంచాల గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు చందు పాపారావు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. చిన్నపిల్లల వచ్చే మార్పులు, చట్టాలు, జాతీయ విద్యా విధానం గురించి వారికి అవగాహన కల్పించారు. ఐ సి డి ఎస్ సేవలు, లక్ష్యాలపై కూడా శిక్షణ ఇచ్చారు. సమగ్ర శిశు అభివృద్ధి ఎలా ఎలా చూపాలో, చిన్నారుల్లో పోషక లోపాలు లేకుండా వారు ఆరోగ్యంగా ఉండేలా ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్ పాల్గొన్నారు.

# తలసీమియా బాధితులకు అండగా నిలుద్దాం



- తలసీమియా చిన్నారులను ఆదుకోవడం సామాజిక బాధ్యత
- తలసీమియా అవగాహన కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తలసీమియా బాధితులను ఆదుకోవడంలో సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, ఇందులో అందరం భాగస్వాములవుదామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. తలసీమియా నీడ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో తలసీమియా చిన్నారులకు,కుటుంబ సభ్యులందరికీ ఉచిత ఎచ్ఎల్ ఏ పరీక్షలు, అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం గుంటూరులో తూర్పు నియోజకవర్గం లో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నసిర్ మాట్లాడుతూ తలసీమియా వ్యాధిగ్రస్తుల కోసం నారా భువనేశ్వరి చేపట్టిన కార్యక్రమం గొప్ప మార్పునకు శ్రీకారం చుడుతుందని తెలిపారు. తలసీమియాతో బాధపడే వారి గురించి ఎక్కువ మందికి అవగాహన లేదని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. తాను చదువుకునే రోజుల్లో మిత్రులతో కలిసి ప్రతి నెలా ఒకరు తలసీమియా బాధితుల కోసం రక్తదానం చేసేవారమని తెలిపారు. రక్తదానం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తలసీమియా బాధితుల కోసం ప్రతి నెల తమ ఆధ్వర్యంలో ఐదుగురు పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు, తలసీమియా బాధితులకు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన మరియు రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినంద నీయమని చెప్పారు. తలసీమియా బాధితులకు అండగా నిలిచేందుకు తమ వంతు చేయూతగా నిలుస్తామని ఎమ్మెల్యే అన్నారు. రక్తదానం ద్వారా పిల్లలను కాపా డుకుంటే.. వారే రానున్న రోజుల్లో ఉన్నత స్థాయిలో నిలుస్తారని పేర్కొ న్నారు. తలసీమియాతో బాధ పడుతున్న చిన్నారులను చూసి తల్లి దండ్రులు అధైర్య పడొద్దని, వారికి అండగా నిలిచేందుకు ప్రభు త్వాలు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నారా భువనేశ్వరి చేపట్టిన బ్లడ్ క్యాంప్ కార్యక్రమాలను విజయ వంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జన చైతన్య వ్యవస్థాపకులు శ్రీధర్, విజ్ఞాన్ డీన్ రుక్మిణి, కసుకుర్తి హనుమంతరావు, క్యాంపెల్లింగ్ షిప్ వ్యవస్థాపకులు షఫీ, చెట్టు కనకారావు, వెల్చూరి కిరణ్, రమేష్, పటాన్ నూరుల్లా, జనసేన డివిజన్ అధ్యక్షులు సుజాత, కాసిం బాబు, చాట్ల విజయ్ బాబు, ధరణికోట వెంకటేశ్వర రావు,నాగేశ్వర రావు, శివ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం మాది : ఎమ్మెల్యే ఎమ్మెల్యే నసీర్




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు విద్యావంతులకు ఫ్రెండ్లీ ప్రభుత్వమని, సీఎం చంద్రబాబు నాయుడు ఉద్యోగుల పట్ల సహృద్భావంతో వ్యవహరిస్తారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని నెహ్రూనగర్ లోని ఉద్యోగులతో ఆయన సమావేశమయ్యారు. భారీ సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజాను కూటమి ప్రభుత్వం బలపరిచిందని, ఉద్యోగులు ఆలపాటిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా అందని పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారులకు ఒకటో తేదీన జీతాలు అందేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. జగన్ ప్రభుత్వంలో ఉద్యోగులు స్వేచ్ఛగా పని చేసే అవకాశం లేకుండా పోయిందని, ప్రస్తుత ప్రభుత్వంలో పారదర్శకంగా పని చేసేలా మంచి వాతావరణం కల్పించామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పట్టభద్రుల భవిష్యత్తుకు భరోసా రావాలంటే సీనియర్ రాజకీయ నేత, విద్యా దాత ఆలపాటి రాజా ద్వారానే సాధ్యమని వివరించారు. ఉద్యోగులు ఎలాంటి సమస్యలు వచ్చినా తమను సంప్రదించాలని, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అమరావతి రాజధాని నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించారని తెలిపారు. సీఎం చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రంలో రూ.6 లక్షల కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులకు పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని వెల్లడించారు. బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ఆలపాటిని శాసన మండలికి పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం చైర్మన్ బాలాజీ , కార్పొరేటర్ కనకదుర్గ, తూర్పు నియోజకవర్గం అబ్జర్వర్ గంజాం రాఘవేంద్ర, తిలక్, గుడిపల్లి వాణి, బత్తిని శంకర్, పులిగడ్డ నాగేశ్వరరావు, ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి వారి తిరునాళ్ల సందర్భంగా స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట శ్యాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చెత్తను ఊడిచారు డ్రైనేజీ కాలవలను శుభ్రం చేసారు కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసే స్పెషల్ టిక్కెట్ కౌంటర్ స్థలం ప్రాంగణంలో చెత్తను ఊడిచి స్థలాన్ని శుభ్రం చేయించారు ఈ కార్యక్రమంలో శ్యాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ స్వచ్ఛ భరత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు పట్టణంలో వార్డులలో పారిశుధ్య కార్యక్రమలు నిర్వహింస్తున్నట్టు తెలియజేసారు అదేవిదంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినా తర్వాత మొదటి సారి రాష్ట్ర పండుగ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ల సందర్భంగా పట్టణంలో మరియు కోటప్పకొండపై పారిశుద్ధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టినట్టు తెలియజేసారు కూటమి నాయకులు కార్యకర్తలు చీపురు పట్టి పట్టణం మరియు కోటప్పకొండలో స్వచ్ఛందంగా పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొంటున్నట్టు తెలియజేశారు కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

### ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఉమ్మడి కృష్ణ – గుంటూరు జిల్లాల్లో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు పాత్ర కీలక'మని, సమాజ హితం కోసం పాటుపడే ఎన్డీయే కూటమి ప్రభుత్వం బలపరచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు కోసం ప్రైవేట్ ఉపాధ్యాయులు తమ మద్దతు ఇవ్వాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మంగళవారం గుంటూరు చంద్రమౌళి నగర్ 3వ లైన్ లోని భాష్యం స్కూల్ నందు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మౌలానా ముస్తాక్ అహమ్మద్, మన్నవ మోహన కృష్ణ,భాష్యం రామకృష్ణ, కోవెలమూడి రవీంద్ర, సింహాద్రి కనకాచారిలు ఉపాధ్యాయులతో సమావేశమయ్యి, ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నాము. గడిచిన 5 ఏళ్ళ కాలంలో ఉపాధ్యాయులు, నిరుద్యోగులు మొదలు అన్ని వర్గాల ప్రజలు నరకయాతన అనుభవించారు.



గత ప్రభుత్వానికి చరమగీతం పడటంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధిలో ఎలా ముందుకు వెళ్తుందో మనమందరం చూస్తున్నాము. ప్రజల్ని చైతన్య వంతుల్ని చేసే సత్తా ఉపాధ్యాయులకే ఉంది కనుక గత సార్వత్రిక ఎన్నికల్లో నాకు 50వేలకు పైగా మెజారిటీ ఇచ్చారో, అదే విధంగా అంతటి ఘన విజయాన్ని ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర రాజకీయాల్లో తన అనుభవంతో సక్సెస్ మార్క్ చూపిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లాంటి వ్యక్తికీ మనం వేసే ఓటు, రాష్ట్రాభివృద్ధిలో ఒక కీలక అడుగు అవుతుంది కనుక ఉపాధ్యా యులు అందరూ ముక్తకం ఠంతో మద్దతు తెలిపి, మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు. పోలేరమ్మ తల్లి చండి హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం 25వ డివిజన్ సుబ్బారెడ్డి నగర్ లో పోలేరమ్మ తల్లి దేవస్థానం నందు జరిగిన చండి హోమం కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే గళ్ళ మాధవికి ఘన స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అబద్ధాలు చెప్పడంలో పీహెచ్‌డీ చేసిన జగన్

### మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అబద్ధాలను కూడా కాన్ఫిడెంట్‌గా చెప్పడంలో జగన్మోహన్‌రెడ్డి పీహెచ్‌డీ చేశారని, గన్నవరం పార్టీ కార్యాలయం దాడిపై జగన్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని... ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారు అనే భ్రమలోంచి ఇకనైనా బయటకు రావాలని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ మంగళవారం వ్యాఖ్యానించారు. దళిత ఉద్యోగి సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి హింసించి... హత్య చేస్తానని బెదిరించిన వైసీపీ నేత వంశీని విజయవాడ జైలులో పరామర్శించిన జగన్... డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యలు జరిగినప్పుడు ఏం చేశారని నిలదీశారు. ఒక దుర్మార్గుడిని పరామర్శించడానికి జైలుకు వెళ్లిన జగన్మోహన్‌రెడ్డి... అక్కడ కూడా కులాల గురించి మాట్లాడటం నీచాతి నీచమన్నారు. మనిషి అనే వాడు చేయని దుర్మార్గాలు వల్లభనేని వంశీ చేయబట్టే నేడు జైల్లో ఉన్నారని, అలాంటి వ్యక్తిని కోసం జైలుకు వెళ్ళిన జగన్.... తన సొంత తల్లిని, చెల్లి పుట్టుకపై విమర్శలు చేసిన వర్రా రవీంద్రరెడ్డి



సైతం జైలులో ఉన్నాడని.. వెళ్లి అతన్ని కూడా పరామర్శిస్తారా? అంటూ మోహనకృష్ణ సూటిగా ప్రశ్నించారు. రౌడీలు, గుండాలకు వత్తాసు పలుకుతున్న జగన్... నేరస్థులకు మద్దతు ఇస్తూ... పోలీసుల బట్టలు విప్పుతీస్తాం అంటూ మీడియా ముందు రంకెలు వేయడం చూస్తుంటే ఆయన మానసిక స్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. వైసీపీ నాయకుల బెదిరింపులకు బయపడే పరిస్థితి లేదని, సత్యవర్ధన్‌ను వంశీ ఎలా అపహరించారో సీసీ కెమెరా దృశ్యాలే సాక్ష్యమన్నారు. సీసీ కెమెరా దృశ్యాలపై గురించి కూడా జగన్ స్పందిస్తే బాగుంటుందని, దళిత వ్యక్తి సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి వంశీ హైదరాబాద్ ఎందుకు తీసుకువెళ్ళాడో రాష్ట్ర ప్రజలకు తెలునున్నారు. ఈనెల 11న హైదరాబాద్ మైహోం బుజాలో వంశీ వెంట సత్యవర్ధన్ ఎందుకు ఉన్నాడో? కూడా జగన్ చెప్పాలని మోహనకృష్ణ డిమాండ్ చేశారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం, మాట వినకపోతే చంపడం, ప్రత్యర్థులను భయపెట్టడం ఇలా అధికారంలో ఉన్నన్నాళ్లు వైసీపీ నేతలు విచ్చలవిడిగా బరితెగించి ప్రవర్తించారని, ఇప్పుడు వారి పాపం పండిందన్నారు. అధికారం అండతో గన్నవరంలో వల్లభనేని వంశీ అంతులేని అరాచకాలు సాగించారని, పులివెందుల ఫ్యాక్షనిజాన్ని రాష్ట్రమంతటా వ్యాప్తి చేయాలను కుంటే ఊరుకునేదిలేదన్నారు. వంశీతో పాటు అందరి చిట్టాలు బయటికొస్తాయని చట్టాన్ని ఉల్లంఘించిన ఏఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మోహన్ కృష్ణ హెచ్చరించారు.

# టెంపుల్ టూరిజం అభివృద్ధికి అధిక అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

కొండవీడు కోట గొప్పతనం రాష్ట్రానికి తెలియజేసేలా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని ప్రత్తిపాటి తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కొండవీడు కోట అభివృద్ధిపై పర్యాటక శాఖమంత్రి దుర్గేశ్ తో చర్చించి, త్వరలోనే కొండవీడు, కోటప్పకొండ ప్రాంతాల అభివృద్ధిపై ముఖ్యమంత్రితో చర్చిస్తానని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇక్కడ ఏదో ఒక కార్యక్రమం నిర్వహించి తగిన ప్రాచుర్యంలోకి తీసుకొచ్చేలా ప్రణాళిక బద్ధంగా చేస్తామన్నారు. కొండపైన నవనీత కృష్ణుడి ఆలయాన్ని నిర్మించాలనే ఆలోచనను మంత్రి పార్థసారథి గతంలో వ్యక్తం చేశారని, దానిపై కూడా త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని పుల్లారావు స్పష్టం చేశారు. 2, 3 నెలల్లోనే కొండవీడు కోట అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. కొండవీడు ప్రాంతంలో నటుడు శివాజీ సినిమా చిత్రీకరణ చేపట్టడం



నిజంగా అభినందనీయమని, ఈ ప్రాంతంలో మరిన్ని షూటింగులు జరగాలని, మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశాభావం వ్యక్తంచేశారు.నటుడు శివాజీ రాష్ట్ర భవిష్యత్ కోసం గతంలో తనవంతు పాత్ర పోషించారని, వారు పార్టీకి అందించిన సేవల్ని గుర్తుంచుకుంటామని గొట్టిపాటి చెప్పారు.

**కొండవీడు ప్రాంత విశేషాలు దేశమంతా తెలియాలనే ఇక్కడ చిత్రీకరణ చేస్తున్నాం : నటుడు శివాజీ**

కొండవీడు ప్రాంతం మా సొంతఊరికి చాలా దగ్గరగా ఉంటుందని, ఇక్కడ సినిమా చిత్రీకరణ చేయాలని గతంలో తనను ఎన్నోసార్లు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కోరారని, నటుడు శివాజీ తెలిపారు. రాష్ట్రంలో సినిమా చిత్రీకరణకు మంచి అవకాశాలున్నాయని, ఇలాంటి ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టిపెడితే, ఏపీలో షూటింగ్ లు ఊపందుకుంటాయని శివాజీ చెప్పారు. స్థానిక ప్రతిభను ప్రోత్సహించాలనే ఒక మంచి ఆశయంతో ఇక్కడ చిత్రీకరణ చేస్తున్నామని, స్థానికుల సహకారం కూడా బాగుందన్నారు. ఇలాంటి ప్రాంతాల అభివృద్ధిపై గతంలో లోకేశ్ తో చర్చించానని, ఈ ప్రాంత గొప్పతనం దేశవ్యాప్తంగా తెలిసేందుకు నా వంతు కృషి చేయడం ఆనందంగా ఉందని శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, కామినేని సాయి బాబు, మద్దూరి వీరారెడ్డి,మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేను తనిఖీ చేసిన జేసీ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టరు ఏ.భార్గవ్ తేజ, రీసర్వే పైలెట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలో జరుగుచున్న రీసర్వే గ్రామాలలో రీసర్వే విధానాన్ని మంగళవారం పరిశీలించారు. అందులో భాగంగా



ఆకస్మికముగా తుళ్ళూరు మండలము, వడ్డమాను గ్రామంలో నందు జరుగుచున్న రీ సర్వే కార్యక్రమమును తనిఖీ చేశారు. తరువాత రీ సర్వే బ్లాక్ బౌండరీ సరిహద్దును పరిశీలించి గ్రౌండ్ ట్రుతింగ్ కార్యక్రమానికి హాజరైన రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామపటమును, ఓఆర్‌బి షీట్లను పరిశీలించారు. అనంతరం సంబంధిత గ్రామ సర్వేయర్లకు, గ్రామ రెవెన్యూ అధికారులకు రీసర్వే మీద తగు సూచనలు ఇచ్చారు. సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి అయ్యేలా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమానికి గుంటూరు జాయింట్ కలెక్టర్ తో పాటు తుళ్ళూరు తహసిల్దారు సుజాత,, సర్వే సహాయ సంచాలకులు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, మండల సర్వేయరు, గ్రామ సర్వేయర్లు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ మోడీ తోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా నిధులు కేటాయిస్తూ, రుణాలు పెంచుతూ ఒక మంచి నిర్ణయం తీసుకుందన్నారు. గతం బడ్జెట్లో కంటే మహిళలకు ఎక్కువ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలకు మన రాష్ట్రానికి బడ్జెట్లో ప్రాముఖ్యత కల్పించిందన్నారు. వంద జిల్లాల్లో పిఎమ్ ధ్యాన యోజన కింద రైతుల కోసం1.7 కోట్ల మంది జిల్లాలలో ప్రయోగాత్మక పథకం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమరావతి, పోలవరానికి ప్రత్యేక నిధులు కేటాయించారు అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కి పునర్జీవం కల్పించే దిశగా అడుగులు వేయడం జరిగిందని, దశలవారీగా స్టీల్ ప్లాంట్ నిధిలో కేటాయించడం జరిగిందన్నారు. రైల్వే బడ్జెట్ ఆంధ్రకు ప్రత్యేక కేటాయింపులు చేశారని, విశాఖ పోర్టుకి రూ. 730 కోట్లు కేటాయించారన్నారు. గత ఐదువేలల్లో రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందని, అనాధాంధ్రప్రదేశ్ గా తయారు చేశారన్నారు. నేడు చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి తీసిన ప్రాజెక్టులు తీసుకొస్తున్నారని, నిధులు రాష్ట్రానికి అధికంగా వస్తున్నాయని అన్నారు. వైద్య రంగంలో 6 లైన్ సేవింగ్ ఔషధాలపై కష్టంస్ డ్యూటీ తగ్గింపు, అన్ని జిల్లా ఆసుపత్రుల్లో క్యాన్సర్ ట్రీట్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్డీఏ భాగస్వామ్యంలో దేశం,రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిస్తుందా అని చెప్పడానికి జరుగుతున్న అభివృద్ధి సాక్షులని అన్నారు. కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాశ్ నారాయణ జాతీయ కౌన్సిల్ మెంబర్ జూపూడి రంగరాజు, మాజీ మంత్రి అరుణ, భీమినేని చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, స్వరూప రాణి, శ్రీనివాసరావు, రవి కుమార్, వెంకట సుబ్బారావు, మాధవరావు, కుమార్ గౌడ్, సుబ్బారావు, చాంబార్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వేల్పూర్ వెంకటేశ్వర్లు, లాయర్లు, డాక్టర్లు, చార్టర్ అకౌంట్స్, టీచర్స్, వ్యాపారస్తులు, ఇతర మేధావులు పాల్గొన్నారు.

## వివాదాలకు తావులేకుండా టీచర్ల సీనియారిటీ జాబితాను రూపొందించండి

(మొదటి పేజీ తరువాయి)

నారా లోకేష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించనున్నారు.

**జీవో 42 ద్వారా 80 కాలేజీలు మూతపడ్డాయి**

జీవో 42 ద్వారా జరిగిన విధ్వంసంపై సమావేశంలో చర్చించారు. జగన్ రెడ్డి అనాలోచితంగా తీసుకువచ్చిన జీవో 42 ద్వారా 80 ఎయిడెడ్ కాలేజీలు మూతపడ్డాయి. జీవో జారీకి ముందు 137 కాలేజీలు ఉండగా.. అనంతరం 57కి తగ్గాయి. దీనివల్ల విద్యార్థులకు తీవ్రంగా నష్టం జరిగింది. ఎయిడెడ్ కాలేజీల ఆస్తులు కాజేసేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని జీవో 42 ద్వారా జరిగిన నష్టాన్ని భర్తీ చేసేలా పాలసీని రూపొందించాలని, అలాగే ఎయిడెడ్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి ఆదేశించారు.

**నైపుణ్య గణనకు నిపుణుల సలహాలు స్వీకరించండి**

నైపుణ్య గణన కార్యక్రమంపైనా సమావేశంలో చర్చించారు. నిపుణుల సలహాలతో నైపుణ్య గణన కార్యక్రమాన్ని మరింత సమర్థంగా తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశించారు. స్కిల్ సెన్సెస్ ను సులభతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని అనుసంధానించాలని సూచించారు. యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా స్థాయిలో జిల్లా ఉపాధి కల్పనా అధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, సీడ్ యాప్ పరిధిలో ఉన్న జిల్లా మేనేజర్ విధులను సమగ్రంగా పరిశీలించి ఏకీకృత వ్యవస్థ తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాస రావు, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా భోజనం ఏర్పాటు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**
జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఆద్వర్యంలో 11వ సారి డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకంలో భాగంగా 120 నిరుపేద రోగులకు వారి సహాయ కులకు ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు.అప్పాపురపు షణ్ముఖ పవన్ కళ్యాణ్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో కార్యక్రమం నిర్వహించామని అన్నారు. నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్.సి.సెల్ అధ్యక్షులు, న్యాయ వాది బొక్క సంగీతరావు, డా. శోభారాణి ,,సి.ఎస్.ఆర్.ఎమ్ . ఓ మరియు ఫిజియో థెరపీ డాక్టర్ జీవన జ్యోతి న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు 6 రోజుల ప్రత్యేక శిక్షణ



**గుంటూరు మేజర్ న్యూస్ :**
స్థానిక చైత్ర సెంటర్ నందు కల ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 120 రోజుల – జ్ఞాన జ్యోతి సర్టిఫికెట్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు 6 రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం గుంటూరు డివిజన్ ఉపవిద్యాశాఖా ధికారి జి ఏసురత్నం అధ్యక్షతన, ఎంఈఓ ఈస్ట్ ఎస్ ఎస్ ఎం ఏ ఖుద్దుస్ , ఉర్దూ డి ఐ ఎండి ఖాసీం ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపవిద్యాశాఖాధికారి ఏసురత్నం మాట్లాడుతూ శిశు, స్త్రీ సంక్షేమ శాఖ, విద్యా శాఖ కలిసి నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని అన్నారు. మండల విద్యాశాఖాధికారి ఖుద్దూస్ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా అంగన్వాడీ సెంటర్స్ లో జరిగే విద్యా ప్రక్రియను మెరుగు పరుచుకోవాలని సూచించారు, ఉర్దూ డి ఐ ఖాసీం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఉండే పిల్లల సమగ్రాభివృద్ధి పెపెందించడానికి ఈ శిక్షణ ఉపయోగ పడుతుంది అని తెలియజేశారు. కార్యక్రమంలో 45 మంది అంగన్వాడీ కార్యకర్తలు, నలుగురు జిల్లా రిసోర్స్ పర్సన్స్ జి ఎల్ గణేష్, బి జ్యోతి, ఐ శైలజ, పి అనురాధ పాల్గొన్నారు, సీఆర్పీలు కె రాజు, జి సరళ, కీర్తి పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ ను పెళ్లి శుభకార్యానికి ఆహ్వానం పలికిన డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ దంపతులు

**గుంటూరు మేజర్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ దంపతులు మంగళవారం కలిసి సాదరంగా ఆహ్వానించారు.



పెళ్లి పత్రికను మంచి లోకేష్ బాబు అందజేశారు. తెనాలిలో మార్చి మూడో తేదీన జరిగే తమ కుమార్తె వివాహానికి రావలసిందిగా ఆహ్వానించగా మంచి లోకేష్ అందుకు అంగీకరించినట్లుగా వారుతెలిపారు. అదేవిధంగా పాలనాపరమైన అంశాలను కూడా లోకేష్ తో కత్తెర దంపతులు చర్చించారు. సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయి.

# పెండ్లి కుమారునిగా మల్లేశ్వరుడు

**మంగళగిరి మేజర్ న్యూస్:**
మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈనెల 18వ తేదీ నుండి 27 వరకు జరిగే శ్రీ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలిరోజైనా మంగళవారం స్వామివారి పెండ్లి కుమారుని ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, స్వామివారికి పంచామృతాభిషేకం, ఉత్సవమూర్తు లకు పెండ్లి కుమారుని చేయుట పూజలు నిర్వహించారు. అర్చక స్వామి మహేష్ కుమార్ శర్మ, పురోహితులు టీ శ్యాంసుందర్ శాస్త్రి పూజల నిర్వహించారు.





పట్టణానికి చెందిన చంద్రిక జ్యూయలర్స్ అధినేత జంజనం నాగేంద్రరావు, విజయలక్ష్మి దంపతులు కైంకర్యాపరులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బోగి కోటేశ్వరరావు, సీతారామ కోవెల మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాకా మంగారావు, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు కొల్లి వెంకట బాబురావు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జేవీ నారాయణ పర్యవేక్షించారు.

## సీనియర్ కమ్యూనిస్టు నాయకులు పోతురాజు మృతి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**
దుగ్గిరాల గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకులు చొక్కాకుల పోతురాజు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. . పోతురాజుకు ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు. జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వై. నేతాజీ పోతు రాజు మృతదేహం పై పార్టీ కండువాను కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా నాయకులు ఈమని అప్పారావు, మండల పార్టీ కార్యదర్శి జెట్టి .బాల రాజు, ఎన్.యోగేశ్వరరావు, జి .శ్రీని వాస రావు, మనవ నాగమల్లేశ్వరరావు మ. న్నవ నరసింహారావు తదితరులు పాల్గొని నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపంను తెలిపారు.

## మృతురాలు జి.కొండమ్మ కుటుంబానికి అండగా ఉంటాం

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు




**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
ప్రతి రోజు ఉదయమే విధులు నిర్వహించే ప్రజారోగ్య కార్మికులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మంగళవారం విధి నిర్వహణలో కారు ప్రమాదంలో మృతి చెందిన కార్మికురాలు జి.కొండమ్మ కుటుంబానికి నగరపాలక సంస్థ తరుపున పూర్తి అండగా ఉంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళ వారం ప్రమాదంలో మృతి చెందిన కొండమ్మ మృతదేహాన్ని కమిషనర్ ఆదేశాల మేరకు సిఎంఒహెచ్ డాక్టర్ పి.జె.అమృతం, ప్రజారోగ్య అధికారులు ప్రభుత్వ వైద్యశాలలో పరిశీలించి, కుటుంబసభ్యులకి సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య కార్మికురాలు జి.కొండమ్మ తమ రోజువారీ విధుల్లో భాగంగా మంగళవారం లాంచెస్టర్ రోడ్ స్వీపింగ్ చేస్తుండగా కార్ డీకొని మృతి చెందడం బాధకరమన్నారు. కొండమ్మ మృతికి నగరపాలక సంస్థ నుండి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి అందాల్సిన మట్టి ఖర్చులు, ఇన్సూరెన్స్ వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించామన్నారు

# శివాలయంలో స్టీల్ క్యూ లైన్ ఏర్పాటుకు విరాళం

**పెదకాకాని,మేజర్ న్యూస్:–**
పెదకాకాని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో స్టీల్ క్యూ లైన్ ఏర్పాటు చేయడానికి పెదకాకాని గ్రామ వాస్తవ్యులు బండారు రామారావు (రాము) భార్య ధనలక్ష్మి దంపతులు మంగళ వారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉచిత ప్రసాద వితరణ చేయుటకు ఏర్పాటు చేయుచున్న స్టీల్ క్యూలైన్లకు రూ. 50,000/–లు నగదును ఆలయ ఉప కమిషనర్ ద్వారా కాంట్రాక్టర్ కి అందించినట్లు దేవస్థాన ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించ వలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేసినారు. దాతలకు ప్రత్యేక దర్శనం,వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు మాజీ సీఎం జగన్ గుంటూరు రాక..



**గుంటూరు మేజర్ న్యూస్ :**

మాజీ ముఖ్యమంత్రి, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్. జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఉదయం 9:30 గంటలకి మిర్చి రైతులకి ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలుపడానికి గుంటూరు వస్తున్నారు. నగరంలోని చిలకలూరిపేట వెళ్ళే దారిలో ఉన్న గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (మిర్చి యార్డ్) వద్దకు వచ్చి రైతులను కలిసి వారికి మద్దతు ప్రకటించనున్నారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుండి రైతులు వేలాదిగా తరలి రానున్నారు. పరిస్థితులను బట్టి ఆందోళన కార్యక్రమంను ఉధృతం చేసే అవకాశము ఉన్నందున పోలీసులు తగిన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

## ఓటు వినియోగంపై అవగాహన




**తెనాలి, మేజర్ న్యూస్**

స్థానిక కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో ఎమ్మెల్సీ ఓటు హక్కుపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ నెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలపై మున్సిపల్ కమీషనర్ బి శేషన్న, తహశీల్దార్ కె వి గోపాలకృష్ణలు ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. వయోవృద్ధ సభ్యులకు ఓటింగ్ ప్రక్రియలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సభ్యులు అడిగిన సందేహాలను వారు నివృత్తి చేశారు. సమావేశంలో పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు రామమూర్తి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు సత్యనారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సోమయ్య శాస్త్రి, బెల్లంకొండ హృదయరాజు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ అధికారం కోల్పోయినా శాడిజాన్ని వదులుకోలేదు

### జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

**గుంటూరు మేజర్ న్యూస్ :**

అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోచుకోవటమే కాకుండా చెప్పటానికి వీలులేని ఆకృత్యాలకు పాల్పడ్డ ప్రతీ వైసీపీ నాయకుడు పాప ప్రాయశ్చిత్తం అనుభవించాల్సిందేనని, రానున్న రోజుల్లో వైసీపీ నేతలతో జైలు కూడా పట్టదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. వైసీపీ నేరస్థుల ములాఖత్ యాత్రలకు జగన్ శ్రీకారం చుడితే బాగుంటుందని ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం జైల్లో ఉన్న వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం తాము అధికారంలోకి రాగానే అధికారుల బట్టలూడతీస్తామంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మీడియాతో ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్రజలే వైసీపీని 11 సీటకలు చేశారని అయినా ఆ పార్టీ నేతల్లో పైశాచికత్వం ఏ మాత్రం తగ్గలేదని మండిపడ్డారు. అధికారం కోల్పోయిన జగన్ కు మతిభ్రమించిందని ఆయన వ్యాఖ్యలను ఆ పార్టీ నేతలే అసహించుకుంటున్నారన్నారంటూ దుయ్యబట్టారు. కూటమి పాలనలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని వైసీపీని



ప్రజలు ఎప్పుడో మరచిపోయారన్నారు. మాట్లాడితే తాము అధికారంలోకి వస్తామంటూ జగన్ గాల్లో మేడలు కడుతున్నారంటూ విమర్శించారు. జనసేన ఉన్నంతకాలం వైసీపీ అధికారంలోకి రావటం కల్ల అంటూ వ్యాఖ్యానించారు. వైసీపీకి ఇక భవిష్యత్ లేదని ఆ పార్టీలో అక్కడక్కడున్న మంచి నేతలు తమ భవితవ్యం గురించి ఆలోచించుకోవాలని ఆళ్ళ హరి హితవు పలికారు.

## ఆధార్ కార్డుల్లో తప్పులు సవరించేందుకు మొబైల్ క్యాంపు

**నూజెండ్ల మేజర్‌న్యూస్:**



ఆధార్‌కార్డుల్లో తప్పులు ఉంటే సవ రించేందుకు మండలం లోని వివిధ గ్రామాల లో మొబైల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పావులూరి ఉమాదేవి తెలిపారు. 19వ తేదీ తెల్లబాడు, తల్లార్లపల్లి 20వ తేదీ కంభంపాడు ఐనవోలు, 21వ తేదీ పమిడిపాడు ముత్యంజయపురం, 24వ తేదీ ముతరాజు పాలెం ముప్పరాజు వారిపాలెం, 25వ తేదీ ముక్కెళ్లపాడు రవ్వారం, 27వ తేదీ పువ్వాడ నూజెండ్ల, 28వ తేదీ వి.అప్పాపురం నూజెండ్ల గ్రామాలలోని సచివాలయ కార్యాలయాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి తెలిపారు.

వార్డుల వారీగా ప్రభుత్వ ప్రాధాన్యత

## సర్వేలన్నీ 2 రోజుల్లో పూర్తి చేయాలి

**- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలన్నీ 2 రోజుల్లో పూర్తి అయ్యేలా నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం సర్వేల వేగవంతంపై నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాసరావు, నోడల్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలైన మిస్సింగ్ సిటిజన్, జియో కోఆర్డినేట్, నాన్ రెసిడెంట్ ఏపి లను 20వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. నోడల్ అధికారులు 2 రోజుల పాటు సర్వేలు పూర్తి చేయించడానికి ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కార్యదర్శి విధుల్లో ఉండేలా చూడాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై నోడల్ అధికారులు రిపోర్ట్ ఇస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామ న్నారు. సెలవులో ఉండే కార్యదర్శుల స్థానంలో ఇంచార్జ్ లను నియమించి సర్వే చేయించాలని ఆదేశించారు.

## ఇన్ కంటాక్స్ చెల్లిస్తున్న ప్రతి ఉద్యోగి ఎందుకు చెల్లిస్తున్నారో తెలుసుకోవాలి

**ఇన్ కంటాక్స్ అదనపు కమిషనర్ యన్. సుప్రియ**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

ఇన్ కంటాక్స్ చెల్లిస్తున్న ప్రతి ఉద్యోగి ఎంత, ఎందుకు చెల్లిస్తున్నది సమగ్రంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఇన్కంటాక్స్ అదనపు కమిషనర్ యన్.సుప్రియ తెలిపారు. మంగళవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ చల్లా ఓబులేసుతో కలిసి నగర పాలక సంస్థ ఉద్యోగులకు ఇన్కంటాక్స్ రిటర్న్స్ పై ఆ శాఖ అధికారుల ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సదరు సమావేశం నందు ఇన్కంటాక్స్ అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత కలిగిన పౌరునిగా తనకు వచ్చే ఆదాయంలో ఇన్కంటాక్స్ నిబంధనల ప్రకారం టాక్స్ చెల్లించాలన్నారు. చెల్లించే టాక్స్ లు మన దేశ అభివృద్ధికి ఉపయోగిస్తా రన్నారు. అవగాహనారాహిత్యంతో రిటర్న్స్ సబ్మిట్ చేస్తే,



వాటిని స్క్రూటినీ చేయు సమయంలో తప్పులు బయటపడితే, ఫైన్ విధించుటయే కాక ప్రాసిక్యూషన్ కూడా చేస్తారని, దాని వలన అందరి ముందు అభాసుపాలు కావాల్సి ఉంటుందన్నారు. ఇన్కంటాక్స్ తక్కువ వేయిస్తామని రాంగ్ రూట్ లో రిటర్న్స్ సబ్మిట్ చేయకూడదని, నిబంధనల ప్రకారం మనం ఎంత చెల్లిస్తాలో చేయాలో అంత చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించిన ప్రతి బ్యాంకు ఎకౌంటు, పాన్ కార్డు అన్ని వివరాలు కూడా ఇన్కంటాక్స్ డిపార్ట్మెంట్ వద్ద ఉంటాయని, కావున మనం నిర్వహించే ప్రతి ట్రాన్సాక్షన్ సదరు డిపార్టుమెంటు వద్ద ఉంటుందని తెలియచేశారు. రానున్న సంవత్సరం నుండి 12 లక్షల గ్రాస్ దాటిన వారికే ఇన్కంటాక్స్ ఉంటుందని, అంత గ్రాస్ లేకపోయినా కూడా ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా ఇన్కంటాక్స్ రిటర్న్స్ సబ్మిట్ చేయాలన్నారు. అంతేకాక నగర పాలక సంస్థ సచివాలయ కార్యదర్శుల ద్వారా కూడా ఇన్కంటాక్స్ రిటర్న్స్ సబ్మిట్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సదరు సమావేశంలో ఇన్కంటాక్స్ డిప్యూటీ కమిషనర్ యన్.యస్.లలిత, అసిస్టెంట్ కమీషనర్ డి. వేణుగోపాల్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ డి. శ్రీనివాసరావు, సెక్రటరీ పి. శ్రీనివాసరావు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తొలి దశలో క్యాన్సర్ని గుర్తిస్తే నయం సాధ్యం

## సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం జి నాగ కిషోర్

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

తొలి దశలో క్యాన్సర్ వ్యాధిని గుర్తించినట్లయితే పూర్తిస్థాయిలో నయం చేయటం సాధ్యమవుతుందని ఒమేగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం జి నాగ కిషోర్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఒమేగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నేతృత్వంలో బుధవారం హిందూ ఫార్మసీ కళాశాలలో జరగనున్న ఉచిత వైద్య శిబిరం గురించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆడవాళ్లకు రొమ్ము క్యాన్సర్ సాధారణమైందని తొలి దశలో దీనిని గుర్తించినట్లయితే నయం చేయటం సాధ్యమవుతుంది అన్నారు. సర్వేకల్ క్యాన్సర్ రాకుండా ప్రస్తుతం వ్యాక్సిన్ అందుబాటులో ఉందని 14 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు మధ్య ఈ వ్యాక్సిన్ తీసుకున్న మహిళలకు గర్భసయ్య క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు అన్నారు. ఈ వ్యాక్సిన్ను మూడు డోసులుగా తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్ను మెమో గ్రామ్ ద్వారా తొలి దశలో గుర్తించవచ్చని తెలిపారు. క్యాన్సర్ రాకుండా ఉండటానికి మంచి ఆహారపు అలవాట్లను అలవర్చు కోవాలన్నారు. సమతుల్యత ఆహారం అవసర మన్నారు. వివిధ రకాల పండ్లు, పరిమితమైన మాంసాహారం, ఆకుకూరలు నిత్యం తీసుకోవాల న్నారు. రోజు తగినంత ఎక్సర్సైజ్ కూడా అవసర మని పేర్కొన్నారు. హిందూ ఫార్మసీలో జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒమేగా హాస్పిటల్ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం జి నాగ కిషోర్ కోరారు.



# మసీదులకు నిధులు విడుదల చేయటం పై హర్షం వ్యక్తం చేసిన జనసేన కాసిం సైదా

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**



రాష్ట్రంలో మసీదులకు, ఇమామ్ మౌజన్ ల గౌరవ వేతనం కొరకు రాష్ట్ర ప్రభుత్వం 45 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ముస్లింలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని జనసేన నాయకుడు కాసిం సైదా అన్నారు. రంజాన్ మాసంలో ఇంత గొప్ప కానుక అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# అంగన్వాడి ఉపాధ్యాయులకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం



**నూజెండ్ల మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మరియు ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లు కలిసి మంగళవారం నుండి 6 రోజుల పాటు మండలంలోని అంగన్వాడి ఉపాధ్యాయులకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూజెండ్ల మరియు ఏపీఎస్ దబ్బు ఆర్ఎస్ ఉప్పలపాడు నందు రెండు కేంద్రాల లో ప్రారంభమైనది, ఈ శిక్షణా కార్యక్రమంలో నూజెండ్ల మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్ర మాట్లాడుతూ తల్లులు తమ బిడ్డలను 3 సంవత్సరాలు తర్వాత వారి వడి లో నుండి మొదటిగా మీ చేతుల్లో పెడతారని వారిని మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వరకు మీరు వేసే విద్య పునాది మీదే అతని జీవితం ఆధారపడి ఉంటుందని కనుక మీరు చాలా జాగ్రత్తగా క్రియాశీలకంగా, అంకితభావంతో పనిచేయవలసి ఉన్నదని అన్నారు, ఈ శిక్షణ కార్యక్రమంలో పిల్లలకు నాణ్యమైన బాల్య అభివృద్ధి సంరక్షణ మరియు విద్య ఎలా అందించాలి, పిల్లల మెదడును ప్రభావితం చేసే అంశాలు ఏమిటి వారి సమగ్ర అభివృద్ధికి ఎలాంటి విధానాలు అమలు చేయాలి పిల్లలకు అనుకూలమైన బోధన అభ్యసన సామగ్రిని రూపొందించడం , పాఠశాల సంసిద్ధత మొదలు అంశాల గురించి ఈ శిక్షణా కార్యక్రమంలో చర్చిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నలబోలు రవిచంద్రతోపాటు రిసోర్స్ పర్సన్స్ గా కె. చిన్న స్వామి, ఎం. ఇనాయసమ్మ ,ఎం .నాగరాజా కుమారి తదితరులుపాల్గొన్నారు.

# 21 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాల నియోజక వర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధ పడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని, ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 21 మంది లబ్ధిదారులకు రూ.21,07,128 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ళ పట్టణంలోని కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ఇన్నాళ్లకు నోచుకున్న రోడ్ల మరమ్మతులు

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి మండల కేంద్రంలో రోడ్ల మరమ్మతులను చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో రోడ్లు మరమ్మతులు నోచుకోలేదని గ్రామంలో రోడ్లు కూడా మరమ్మతులు చేయడాన్ని అమరావతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం రోడ్లను గుంతలుగా మార్చిందని ఈ రోడ్ల మరమ్మత్తులతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# యువతను మోసం చేసినోళ్లకి ఓట్లు అడిగే హక్కు లేదు అన్న చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**

కూటమి అభ్యర్థి ఆలపాటికి మద్దతుగా వినుకొండలో జీవీ విస్తృత ప్రచారంఉదయం వాకర్స్ మీట్, టీ స్టాళ్ల వద్ద పట్టభద్రులను కలిసి మద్దతు కోరిన జీవీ యువతను మోసం చేసిన వారికి, అన్యాయాల్ని ప్రశ్నించని వారికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కులేదన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. పట్టభద్రులను దారుణంగా మోసం చేసిన వైకాపాను యువత ఎప్పుడూ క్షమించరని, అది తెలిసే వారు అమలు చేస్తున్న కుట్రలు, కుయుక్తుల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అయిదేళ్ల వైకాపా పాలనలో టీచర్లతో మద్యం అమ్మించినా, మరుగుదొడ్ల వద్ద నిలబెట్టినా, ఉద్యోగులపై అక్రమకేసులు పెట్టినా, యువతకు ఉద్యోగాలు, ఫీజులు ఎగ్గొట్టినా కనీసం మాట్లాడని వ్యక్తి లక్ష్మణరావుకు అసలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేసే అర్హత ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని మంచిచేసిన కూటమిని ఈ ఎన్నికల్లో గెలిపించడం ఖాయమన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వినుకొండలో కూటమి నాయకులతో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వినుకొండ జూనియర్ కళాశాల మైదానం, ఎన్ఎస్పీ కాల్వ కట్ట పక్కనున్న సాయిబాబా గుడి వద్ద ఉదయపు నడక చేస్తున్న వారిని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆత్మీయంగా పలకరించారు.



కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కే ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ప్రధాన రహదారిలోని టీ స్టాళ్ల వద్దకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ఏడు నెలల పాలన, జరుగుతున్న సంక్షేమాన్ని ప్రజలు గుర్తించారన్నారు. స్వల్ప వ్యవధిలో 6లక్షల కోట్ల పెట్టుబడులతో 4లక్షల ఉద్యోగాలు వచ్చేలా చేయడం చంద్రబాబు, పవన్కల్యాణ్, లోకేశ్ శ్రమ వల్లనే సాధ్యమైందన్నారు. తమకు ప్రత్యర్థిగా ఉన్న లక్ష్మణరావు ఎమ్మెల్సీ ఉన్నప్పుడు వైకాపా ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసినా ఎందుకు నోరు మెదపలేదు? ఎందుకు పోరాడలేదు, ధర్నాలు చేయలేదో ముందు చెప్పాలన్నారు. అలాంటి వ్యక్తిని అతడి సొంత టీచర్ల యూనియన్ కూడా వ్యతిరేకిస్తోందన్నారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు, ఎన్జీవో సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఆలపాటికి మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ అపార అనుభవం ఉన్న వ్యక్తిని అని, ఎన్నారై విద్యాసంస్థల ద్వారా ఎంతోమందికి ఉపాధిని ఇచ్చారన్నా రు. ఆలపాటిని గెలిపిస్తే ప్రభుత్వ పెద్దలు అందరితో మాట్లాడి సమస్యలు పరిష్కరించగల సమర్థులన్నారు. అయిదేళ్లలో 20లక్షలమందికి ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు వెళ్తోన్న కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాల్ని గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ం ద్వారా కూడా మంచి సహకారం లభిస్తోందని ఇదే పని వైకాపా ప్రభుత్వం ఎందుకు చేయలేక పోయిందో చెప్పాలన్నారు. రాష్ట్రంలో అనేక జాబ్మేళాల ద్వారా ఇప్పటికే లక్షలమందికి ఉద్యో గాలు కల్పిస్తున్నామన్నారు. జగన్ చేసిన పదిన్నర లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూ కూడా సంక్షేమాన్ని ఆగనివ్వని చంద్రబాబుకే యువత మద్దతుగా నిలుస్తారన్నారు ప్రభుత్వచీఫ్విప్ జీవీ ఆంజనేయులు. నిరుద్యోగులకు అండగా నిలిచే కూటమి ప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్య ర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ను భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, జనార్దన్,జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, బిజెపి నాయకులు లెనిన్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెూంగార్డ్ మృతి

**తెనాలి, మేజర్ న్యూస్**



స్థానిక పాండురంగపే టకు చెందిన హెూంగార్డు ఎద్దు శ్రీను(52) మంగళవారం గుండె పోటుతో మృతి చెందారు. శ్రీను గత కొన్నేళ్లుగా తెనాలి రూరల్ పొలిస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. మంగళ వారం సాయంత్రం శ్రీను అస్వస్థతకు గురయ్యారు. అతని బంధువులు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతిచెందారు. సీను భౌతికకాయాన్ని పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు.

## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యా కార్యక్రమం ఏవో




**మాచవరం మేజర్ న్యూస్**

మాచవరం మండలంలోని మాచవరం గ్రామంలో రైతు సేవ కేంద్ర పరిధిలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని కే. రామమ్మ వివిధ పంటల యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కార్యక్రమం జరుగుతుంది,కాబట్టి పొలం ఉన్న ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. కందులు అమ్ముకునే వారు కూడా రైతు సేవ కేంద్రాల్లో ఆధార్ కార్డుతో తమ పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు యం.కరుణకుమారి, యం.నరసయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షం పోటీలో లేదని నిర్లక్ష్యం వహించవద్దు

### భారీ విజయం సాధించేలా ఎమ్మెల్యేలు చొరవచూపాలి.

### ఎమ్మెల్సీ ఎన్నికల్లోగా ప్రతి ఓటరును నేరుగా కలవాలి

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై మంత్రి లోకేష్ సమీక్ష



**తాడేపల్లి మేజర్ న్యూస్ :**

ప్రతిపక్షం పోటీలో లేదు కదా అని నిర్లక్ష్యం వద్దు, పార్టీ నేతలంతా రాబోయే వారంరోజులు చురుగ్గా పనిచేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఉభయగోదావరి, గుంటూరు – కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నేతలతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో మంగళవారం సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ లోగా ప్రతి ఓటరును పార్టీ నేతలు నేరుగా కలవాలి, అభ్యర్థులను గెలిపించేలా చొరవ చూపాలన్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ఎమ్మెల్యేలు కీలక భూమిక వహించాలన్నారు. పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించేలా కృషిచేయాలని అన్నారు. కూటమి నేతలను కలుపుకొని వెళు తూ ప్రచారం సాగించాలన్నారు. టెలీకాలింగ్, ఐవిఆర్ ఎస్ ద్వారా ఓట్లను అభ్యర్థించాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే 67 నియోజకవర్గాల్లో క్లస్టర్ స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ఈ ఎన్నికను సీరియస్ గా తీసుకోవాలన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రేపటినుంచి పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రణాళిక అమలుచేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపి భరత్, ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, జోనల్ కోఆర్డిటర్ సుజయకృష్ణ రంగారావు, మంతెన సత్యనారాయణ రాజు, దామచర్ల సత్య, పెళ్లకూరి శ్రీనివాసులు రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు అశోక్ బాబు, ఎఎస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక లక్ష్మణరావుని గెలిపిద్దాం - పౌర సంస్థల పిలుపు

**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఉమ్మడి గుంటూరు, కృష్ణ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో గత రెండు దశాబ్దా లుగా ప్రజల గొంతుకగా ప్రజావాణిని వినిపిస్తున్న శాసన మండలి సభ్యులు, ప్రోగ్రెసివ్ డెమక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థి కె.ఎస్. లక్ష్మణరావుని అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా పౌర సంస్థలు విజ్ఞప్తి చేశాయి. ఈనెల 18వ తేదీ సోమవారం స్థానిక హెూటల్ సమావేశ మందిరంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన కె.ఎస్.లక్ష్మణరావుతో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. జనచైతన్య వేదిక, అవగాహన, నేస్తం, రేట్ పేయర్స్ అసోసియేషన్, రాజ్యాంగ చర్చా వేదిక, బిసి సంక్షేమ సంఘం,




దళిత బహుజన ఫ్రంట్ తదితర సంస్థల ప్రతి నిధులు హాజరై గత 14 సంవత్సరాలుగా శాసన మండలి సభ్యునిగా శాసనమండలిలో ప్రజాక్షేత్ర ంలో ప్రజల సమస్యలపై నిరంతరం నిజాయితీగా ఉద్యమిస్తున్న ప్రజా సేవకులు కె.ఎస్. లక్ష్మణ రావుని గెలిపించుకోవడం సామాజిక బాధ్యతగా భావించాలని తెలిపాయి. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ శాసన మండలి రాజకీయ పునరావాస కేంద్రం కాకూడ దని విద్యావంతుల వేదికగా కొనసాగాల న్నారు. ఈ కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒ. నారాయణరెడ్డి, మానవత కార్యదర్శి కె. సతీష్,కోశాధికారి టి.వి.సాయిరాం, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సెంట్రల్ కస్టమ్స్ పూర్వ ఇన్స్పెక్టర్ ఎస్. జకరయ్య, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థా పకులు కొరివి వినయ్ కుమార్, బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి ఆలా అనంతరామయ్య, రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురు దత్తు, కార్యదర్శి అవదానుల హరి, స్టెప్ నేత ఆత్మకూరి ధర్మారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఔట్సోర్సింగ్ కార్మికులను ఆదుకోవాలి



### ఔట్సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే సుమన్

**గుంటూరు మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా రిజిస్టర్ ఆఫీస్ ఆవరణలో ఉన్న రెవెన్యూ భవన్లో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఔట్సోర్సింగ్ కార్మికుల గుంటూరు జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంటాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే సుమన్, అలాగే రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గంటా సంపత్, అలాగే రాష్ట్ర కోశాధికారి రమణమూర్తి, జిల్లా అధ్యక్షులు దొడ్డ శ్యాం ప్రసాద్ పాల్గొని గుంటూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులను ఉద్దేశించి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుమన్ మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ ను రద్దుచేసి పాత పద్ధతిలోనే ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ ఏజెన్సీల ద్వారా జీతాలు చెల్లించాలని నిర్ణయాన్ని మన రాష్ట్ర మంత్రి వర్గంలో నిర్ణయించడం జరిగిందని వార్తాపత్రికల్లో వచ్చిందని, ఈ విషయంపై వెంటనే ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పందించి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీని అప్రమత్తం చేసి ఏడో తేదీనే మన రాష్ట్ర చీఫ్ సెక్రటరీని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఈ వినతి పత్రం ద్వారా గతంలో ఏజెన్సీల ద్వారా ఔట్సోర్సింగ్ కార్మికులందరూ అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని, ఔట్సోర్సింగ్ కార్మికుల ఆరోపణల మేరకు అప్పట్లో ఏజెన్సీల మీద పీడీ యాక్ట్ పెట్టారని,విచారణలో నిజానిజాలు తేలిన తర్వాత ఏజెన్సీ వారు ఔట్సోర్సింగ్ కార్మికుల వద్ద నుండి దోచుకున్న సొమ్మును తిరిగి చెల్లించారని ఇటువంటి ఇబ్బందులు ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ రద్దు చేస్తే మళ్లీ పునరావృతం అవుతాయని ఈ ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ దయచేసి రద్దు చేయొద్దని, రద్దు చేసే పక్షంలో అంతకంటే మెరుగైన విధానాన్ని తీసుకురావాలని చీఫ్ సెక్రటరీకి చెప్పామన్నారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఈదులమూడి మధుబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ ఒకటవ తేదీ లేదా 5న జీతాలు చెల్లించాలని కానీ వారందరికీ సంక్షేమ పథకాలు ఏవి అమలు చేయలేదన్నారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో కూటమి పార్టీలు ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఇచ్చిన హామీని నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించి సజావుగా సాగుతున్న ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ వ్యవస్థను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర నాయకులు సంగీతరావు అలాగే గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ మార్చి 9న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ కార్మికుల సమావేశాన్ని జయప్రదం చేయాలని మీరందరూ ఐకమత్యంగా ఉండి మీ సమస్యలను మీ సమస్యలను ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకొస్తే శక్తివంచన లేకుండా బొప్పరాజు మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని, మా రాష్ట్ర నాయకత్వం , జిల్లా నాయకత్వం ఎల్లప్పుడూ మీ వెంట ఉండి మీకు అండగా ఉంటామని కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోటి బాబు, రవిశంకర్, నాగేశ్వరావు, సుమన్ , గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు భారీగా పాల్గొనడం పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ నిర్మాణ పనుల నిలిపివేత

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ నిర్మాణ పనుల నిలిపివేత ఉత్తర్వులు అమలులో ఉన్నందున తదుపరి ఏవిధమైన పనులు జరగడానికి వీలులేదని, పర్యవేక్షణకు అదనపు కమిషనర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటి ప్రాథమిక నివేదిక ఇచ్చిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ , కమిటిలోని అధికారులతో కలిసి స్థానిక పట్టాభిపురం మెయిన్ రోడ్ లోని గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ సెల్లార్లు, గృహ ప్రవేశం జరిగిన ఫ్లోర్, నిర్మాణ ప్రదేశాలు, పరిసరాలను సమగ్రంగా పరిశీలించి, అధికారులు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ నిర్వహకులు నిర్మాణ పనులు ఆపాలని స్టాప్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ పనులు కొనసాగిస్తున్నారని పలు ఫిర్యాదులు అందుతున్నాయని, మెరుగైన పర్యవేక్షణ కోసం ఉన్నతాధికారులతో ప్రత్యేక పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. అధికారుల కమిటి ప్రాథమిక విచారణ నివేదిక అందించిందని, నివేదిక మేరకు మంగళవారం తాము పరిశీలించి, సూచించిన అంశాలను కూడా నివేదికలో చేర్చి తుది నివేదిక ఇవ్వాలని, నివేదిక మేరకు తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బృందంలోని అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తూ ఉండాలని, తదుపరీ ఏ పనులు జరుగుతున్నా తక్షణం తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పర్యటనలో కమిటి సభ్యులు అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్ సి. హెచ్ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ కోటేశ్వర రావు, ఎస్ఎస్ సోమశేఖర్ పాల్గొన్నారు.

# రోడ్లపై వ్యర్థాలు వేసే కమర్షియల్ సంస్థలకు భారీ జరిమానా





- మార్చి ఒకటి నుండి అమలు కానున్న నిబంధనలు
- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో మార్చి 1వ తేదీ నుండి రోడ్ల మీద వ్యర్థాలు వేసే కమర్షియల్ సంస్థలకు భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని, స్వచ్ఛ గుంటూరుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రజారోగ్య విభాగ అధికారులు, కార్యదర్శులతో పారిశుధ్య పనులు, ట్రేడ్ లైసెన్స్‌లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కమర్షియల్ సంస్థల నుండి వ్యర్థాల సేకరణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగా వ్యర్థాల సేకరణ ఏజన్సీలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేస్తామన్నారు. ప్రతి కమర్షియల్ సంస్థ నుండి సదరు ఏజన్సీనే వ్యర్థాలు సేకరణ చేయాలని, ప్రజారోగ్య కార్మికులు చేయడానికి వీలు లేదన్నారు. బుధవారం నుండి వార్డ్ సచివాలయం పరిధిలో ప్రతి సంస్థకు వ్యర్థాలను సేకరణ సంస్థలకే ఇవ్వాలని, రోడ్ల మీద వేస్తె మార్చి 1వ తేదీ నుండి భారీ మొత్తంలో అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని అవగాహన కల్గించాలని ఆదేశించారు. అలాగే ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇళ్లల్లో వారు కూడా ప్రజారోగ్య కార్మికులకే వ్యర్థాలను అందించాలని, రోడ్లు, డ్రైన్లు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేస్తె అపరాధ రుసుం విధించడం జరుగుతుందని, సదరు అంశాన్ని ప్రజలకు తెలియచేయాలన్నారు. ఈ నెల 25 నాటికి కార్మికుల రేషనలైజేషన్, ట్రాక్టర్లు, కాంపాక్టర్లు, పుష్ కాట్స్, ఈ-ఆటోలు, బిన్స్ కేటాయింపు పూర్తి చేయాలని సిఎంఓహెచ్, ఎంహెచ్ఓలను ఆదేశించారు. అలాగే మార్చి 1వ తేదీ నుండి 30 మంది కార్మికులతో 2 బృందాల ద్వారా నగరంలో క్విక్ యాక్షన్ టీం లను ఏర్పాటు చేస్తామని, పారిశుధ్య సమస్యలపై అందే ఫిర్యాదులను గంటల వ్యవధిలో పరిష్కారానికి సదరు టీం ల ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో సిఎంఓహెచ్ఓ డాక్టర్ పిజె అమృతం, ఎంహెచ్ఓ రవిబాబు, వెటర్నరీ సర్జన్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎంహెచ్ఓలు రాంబాబు, ఆనందకుమార్, శానిటరీ సూపర్వైజర్లు ఆయుబ్ ఖాన్, సోమశేఖర్, ప్రజారోగ్య విభాగ సూపరిండెంట్ పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

**పి. బాలు ( చిన కొండయ్య )**
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు ( చిన కొండయ్య ) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 | |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | వి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |